ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
శనివారం 13 జూన్ 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

# ఇంటర్ లో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన రిష్మిత



రామడుగు, జూన్12,(ప్రజా జ్యోతి) రామడుగు మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న కడారి రిష్మిత 470 మార్కులకు గాను 469 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి లో మొదటి ర్యాంకును తెచ్చిపెట్టింది. ఇట్టి ర్యాంకు సాధించడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అలాగే రాష్ట్రస్థాయి మొదటి ర్యాంకును సాధించడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ ఆడెపు మనోజ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ కోల రమేష్, అధ్యాపక బృందం రిష్మితకు అభినందనలు తెలియజేశారు.




# సర్కార్ బడి పదిలమేనా..?

## అర్హత పొందిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాల పిల్లలపై పూర్తి శ్రద్ధ వహిస్తున్నారా..? ప్రభుత్వ ఉపాధ్యాయులు జీతాల కోసమే పనిచేస్తున్నారా..?



మెట్ పల్లి, జూన్ 12,ప్రజా జ్యోతి:ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రజల్లో రోజురోజుకు అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడం, తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల వైపు మొగ్గు చూపడం ఆందోళన కలిగిస్తోంది.ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి పాఠశాలల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నప్పటికీ, కొన్ని చోట్ల విద్యా ప్రమాణాలు ఆశించిన స్థాయిలో లేకపోవడం విమర్శలకు తావిస్తోంది. ఉన్నత అర్హతలు కలిగిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్నప్పటికీ, విద్యార్థుల అభ్యాస ఫలితాలు మాత్రం ప్రశ్నార్థకంగా

# రాష్ట్ర స్థాయి బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు పారమిత విద్యార్థులు



# గర్రెపల్లిలో గుడుంబాపై ఉక్కుపాదం

## – ఇద్దరు మహిళల అరెస్ట్.. 10 లీటర్ల నాటుసారాయి, 20 కిలోల బెల్లం స్వాధీనం

సుల్తానాబాద్, జూన్ 12 (ప్రజా జ్యోతి): గర్రెపల్లి గ్రామంలో గుడుంబా తయారీ, విక్రయాలపై ఎక్సైజ్ శాఖ అధికారులు ఉక్కుపాదం మోపారు. గుడుంబా విక్రయిస్తున్నారనే విశ్వసనీయ సమాచారంతో శుక్రవారం నిర్వహించిన సంయుక్త దాడుల్లో ఇద్దరు మహిళలను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి 10 లీటర్ల నాటుసారాయి, 20 కిలోల బెల్లంను స్వాధీనం చేసుకున్నారు.ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు తిమ్మాపూర్ ఎక్సైజ్ సీఐ బాబా ఆధ్వర్యంలో అధికారులు గ్రామంలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా గుడుంబా తయారీకి సిద్ధంగా ఉంచిన సుమారు 400 లీటర్ల బెల్లం పానకాన్ని గుర్తించి





# కేంద్ర విద్యాశాఖ మంత్రిని తొలగించాలి

- కాంగ్రెస్ నాయకులు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి
-ఐఐటీ పరీక్షల్లో అవకతవకలపై ఎన్ఎస్‌యూఐ ఆందోళన

# రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేశాం

– జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

యాసంగి 2025-26లో 59,342 మంది రైతుల నుంచి 4.35 లక్షల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు

అర్హులైన ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా చర్యలు

ప్రభుత్వ భూముల ఆక్రమణలను సహించబోము ... దశలవారీగా స్వాధీనం

యాసంగి ధాన్యం కొనుగోళ్లు, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్), మట్టి రవాణా, ప్రభుత్వ భూముల పరిరక్షణ, ఏటీసీ ప్రవేశాలపై మీడియా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 12 ప్రజా జ్యోతి; రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు విజయవంతంగా పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సమగ్ర జిల్లా కార్యాలయ సముదాయం (ఐడీఓసీ)లో శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మీడియా సమావేశం నిర్వహించి యాసంగి ధాన్యం కొనుగోళ్లు, మొక్కజొన్న కొనుగోళ్లు, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్), మట్టి రవాణా, ప్రభుత్వ భూముల పరిరక్షణ, అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్ల (ఏటీసీ) ప్రవేశాలపై సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, యాసంగి 2025-26 సీజన్‌కు సంబంధించి జిల్లాలో ధాన్యం కొనుగోళ్లను వంద శాతం పూర్తి చేసినట్లు తెలిపారు. జిల్లాలో 59,342 మంది రైతుల నుంచి 4.35 లక్షల మెట్రిక్ టన్నుల వరిని కొనుగోలు చేసి రూ. 1,031 కోట్ల విలువైన ధాన్యాన్ని సేకరించామని చెప్పారు. రైతులకు చెల్లించాల్సిన మొత్తంలో ఇప్పటికే 93 శాతం చెల్లింపులు పూర్తిచేసినట్లు తెలిపారు. గత పదేళ్లలో ఇదే అత్యధిక వరి కొనుగోలు అని పేర్కొంటూ, 2024-25 యాసంగి సీజన్‌లో 4.01 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు జరగగా, ఈసారి 4.35 లక్షల మెట్రిక్ టన్నులకు చేరుకున్నట్లు తెలిపారు. సీఎంఆర్ బియ్యం సరఫరాలో పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానంలో ఉందని తెలిపారు. 2024-25 ఖరీఫ్‌లో 100 శాతం, రబీలో 95 శాతం, 2025-26 ఖరీఫ్‌లో 39 శాతం, రబీలో 8 శాతం సీఎంఆర్ డెలివరీ పూర్తయినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు డిఫాల్ట్‌లో ఉన్న 10 రైస్ మిల్లులకు బకాయిలు చెల్లించి, బ్యాంకు గ్యారంటీ సమర్పించిన అనంతరం మాత్రమే ధాన్యం కేటాయించినట్లు తెలిపారు. ధాన్యం రవాణాకు రోజుకు సుమారు 600 వాహనాలను వినియోగించామని, మొత్తం 1.15 కోట్ల గన్నీ సంచులు ఉపయోగించినట్లు తెలిపారు. జిల్లాలోని రైస్ మిల్లుల్లో 6.90 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం అందుబాటులో ఉండగా, అవసరాన్ని బట్టి ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, భూపాలపల్లి, కుమురంభీం ఆసిఫాబాద్, వికారాబాద్, మేడ్చల్ జిల్లాల్లో కూడా అదనపు నిల్వ స్థలాన్ని వినియోగించినట్లు తెలిపారు. జిల్లాలో ఈ యాసంగి సీజన్‌లో 18,191 ఎకరాల్లో మొక్కజొన్న సాగు జరిగిందని, తొమ్మిది కొనుగోలు కేంద్రాల ద్వారా సుమారు 26 వేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను కొనుగోలు చేసినట్లు తెలిపారు. రూ. 63.40 కోట్ల విలువైన మొక్కజొన్న కొనుగోలు చేయగా, ఇప్పటికే రూ. 14.84 కోట్ల చెల్లింపులు చేసినట్లు చెప్పారు. మొక్కజొన్న నిల్వ కోసం 29 వేల మెట్రిక్ టన్నుల స్థలాన్ని గుర్తించామని తెలిపారు. రికార్డు స్థాయిలో కొనుగోళ్లు జరిగినప్పటికీ పలు సవాళ్లు ఎదు రయ్యా యని కలెక్టర్ తెలి పారు. పశ్చిమ బెంగాల్ ఎన్నికల కారణంగా హమా లీల కొరత, అదే స మయంలో యూ రియా నిల్వలు రావ డం, ఎఫ్‌సీఐ గోదాముల్లో కార్మికుల కొరత వంటి సమస్యలను అధిగమించి కొనుగోళ్లు విజయవంతంగా పూర్తి చేశామని చెప్పారు. రైతులకు ఎక్కడా కోతలు పడకుండా చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. మంథని ప్రాంతంలో మహారాష్ట్ర నుంచి వచ్చిన మూడు లారీలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. సంబంధిత కొనుగోలు కేంద్రాలపై విచారణ కొనసాగుతోందని, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. తదుపరి నుంచి ఆయా కేంద్రాల్లో మా ర్పులు చేపడతామని తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కొత్త ప్రక్రియ కాదని, 2002లో చివరిసారిగా నిర్వహించగా ప్రస్తుతం స్వాతంత్ర్యం అనంతరం ఎనిమిదోసారి ఈ ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం ఉన్న ఓటర్లలో సుమారు 80 శాతం మందిని 2002 ఓటరు జాబితాతో మ్యాపింగ్ చేస్తున్నామని, ఇంకా 1.80 లక్షల మంది ఓటర్ల వివరాల పరిశీలన మిగిలి ఉంద న్నారు. బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలు సేకరిస్తారని, అవసరమైన ఆధారాలను జతచేసి సమర్పించాలని సూచించారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి బుధవారం ఈఆర్వో స్థాయిలో రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహిస్తూ మొత్తం ప్రక్రియను పారదర్శకంగా కొనసాగిస్తు న్నామని చెప్పారు. జిల్లాలో ఇటుక బట్టీలకు ఎనిమిది చెరువుల నుంచి 13,250 ట్రిప్పుల మట్టి రవాణాకు అనుమతులు ఇచ్చామని తెలిపారు. ఈ ప్రక్రియ ద్వారా వసూలు చేసిన రుస ుమును ఆయా ప్రాంతాల అభివృద్ధి పనులకు వినియో గిస్తామని చెప్పారు. రైతులు వ్యవసాయ అవసరాల కోసం ఉచితంగా మట్టిని వినియోగించుకోవచ్చని తెలిపారు. మట్టి దుర్వి నియోగం జరగకుండా పటిష్టమైన వ్యవస్థను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ధర్మారం మండలం బొమ్మారెడ్డిపల్లిలో 72 ఎకరాల ప్రభుత్వ భూమిని, నరసింగాపూర్‌లో 48 ఎకరాల భూమిని ఆక్రమణల నుంచి విముక్తం చేసినట్లు తెలిపారు. ముత్తారం ప్రాంతంలో కూడా భూముల స్వాధీనం కోసం చర్యలు కొనసా గుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ భూములను ఎవరూ ఆక్రమించవద్దని, ఆక్రమణలను తప్పనిసరిగా తొలగిస్తామని హెచ్చరించారు. పెద్దపల్లి, రామగుండం ఏటీసీలలో ప్రవేశ ప్రక్రియ ప్రారంభమైనట్లు తెలిపారు. దరఖాస్తుల సమర్పణకు జూన్ 30 చివరి తేదీగా నిర్ణయించినట్లు చెప్పారు. గతంలో ఈ కోర్సుల ద్వారా అనేక మంది విద్యార్థులు మంచి ఉద్యోగ అవకాశాలు పొందారని తెలిపారు. మంథనిలో మరో ఏటీసీకి అనుమతి లభించిందని, భూమి కేటాయింపు పూర్తై త్వరలో పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. అనంతరం మీడియా ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ సమాధానాలు ఇచ్చారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ -- టిఫిన్ బైఠక్ కార్యక్రమం



తంగళ్ళపల్లి జూన్ 12 (ప్రజా జ్యోతి) తంగళ్ళపల్లి బిజెపి మండల అధ్యక్షులు వెన్నమనేని శ్రీధర్ రావు జడ్.పి. హెచ్.ఎస్. స్కూల్ లో పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ, ప్రజా సమస్యలు మరియు సంస్థాగత అంశాలపై చర్చించేందుకు నిర్వహిస్తున్న టిఫిన్ బైఠక్ కార్యక్రమం నిర్వహించారు. వెన్నమనేని శ్రీధర్ రావు మాట్లాడుతూ మన బడి మన బాధ్యత గురించి మీ విలువైన సూచనలు, భాగస్వామ్యం పార్టీ అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యకులు శీలం రాజు, మల్లారపు సంతోష్ రెడ్డి, అనిల్ మరియు జిల్లా మీడియాలో కన్వీనర్ కాసిగంటి రాజు రావు, జిల్లా కోశాధికారి ఆసాని లింగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఇటికల రాజు, వార్డ్ మెంబర్ జిందం సంతోష్, చింతలఠాణ సర్పచ్ గుర్రం అనసూర్య, మహేందర్ బక్కశెట్టి రాజేందర్, బరిగేల రాజు, జంగం కిషన్, తిరుపతి రెడ్డి, కర్నె గణేష్, మ్యాకల సురేష్, పెద్దూరి సతీష్, నెవూరి సురేష్ రెడ్డి పాల్గొన్నారు.

## ట్యాంకు బండిపై సినారే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

### రెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంధి తిరుపతిరెడ్డి



కరీంనగర్ టౌన్ జూన్ 12(ప్రజాజ్యోతి) తెలంగాణముద్దుబిడ్డ ప్రఖ్యాత సాహిత్య వేత్త, ప్రముఖ కవి, జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డాక్టర్ సి నారాయణ రెడ్డి విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పైన ఏర్పాటు చేయవలసిందిగా రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంధి తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఒక హోటల్లో సంది తిరుపతిరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతానికి చెందిన జ్ఞానపీఠ అవార్డు గ్రహీత సి నారాయణ రెడ్డి సినీ రంగంలో సాహిత్య రంగంలో విశేష ప్రతిభ కనబరిచారని ఆయన సేవలకు గుర్తింపుగా హుస్సేన్ సాగర్ ట్యాంక్ బండి పై ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసి భవిష్యత్ తరాలకు ఆయన ప్రతిభ తెలిసేలా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. వారి యొక్క వర్ధంతి జూన్ 12 న ఉన్నందున, ఈ సందర్భంగా పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని సంది తిరుపతిరెడ్డి కోరారు. ఇతర ప్రాంతాల వారికి విగ్రహాలను కూడా రాఖీ పండుగ ఏర్పడి చేశారని మన తెలంగాణ ప్రాంతానికి చెందిన ప్రముఖ సాహిత్య సినారే విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేస్తే తెలంగాణ ను గౌరవించుకున్నట్లు ఉంటుందన్నారు. ఆయన జయంతి వరకు విగ్రహం ఏర్పాటుకు స్థల పరిశీలన చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేయాలని సంది తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. రెడ్డి ఐక్యవేదిక ప్రతినిధులు కాంతాల సత్యనారాయణ రెడ్డి, జాలి శ్రీనివాస్ రెడ్డి, చింతల శ్రీనివాస్ రెడ్డి, కంది శ్రీనివాస్ రెడ్డి కర్ర అశోక్ రెడ్డి, జలపతి రెడ్డి , మల్లికార్జున్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనతో మెరుగైన సమాజం సాధ్యం

**– న్యాయమూర్తి వై. జానకి**





**ఎండపల్లి, జూన్ 12, ప్రజా జ్యోతి** సమాజంలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలనతోనే మెరుగైన సమాజం సాధ్యపడుతుందని, ధర్మపురి జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి వై జానకి అన్నారు,జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామంలో ప్రపంచ బాల కార్మిక నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం రోజున నిర్వహించిన బాల కార్మిక చట్టాలపై అవగాహన కార్యక్రమానికి ధర్మపురి జూనియర్ సివిల్ కోర్ట్ న్యాయమూర్తి వై జానకి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. 14 సంవత్సరాల్లోపు బాలలు బాల్య దశలో వెట్టి చాకిరిలో ఉండకూడదన్న లక్ష్యంతో రాజ్యాంగం పొందుపర్చిన చట్టాలను సద్వినియోగం చేసుకోవలన్నారు. బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించి విద్యాబుద్ధులు నేర్పించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో,గ్రామ సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి,ధర్మపురి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, బందెల రమేష్, ప్రధాన కార్యదర్శి, రామడుగు రాజేష్,ధర్మపురి సి ఐ ,ఎ రాం నర్సింహారెడ్డి, జిల్లా సహాయ కార్మిక శాఖ అధికారి అనిల్ కదం, ఎస్ ఐ. పి ఉదయ్ కుమార్,బారీ సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు,

## శ్రీ భీమేశ్వర స్వామివారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ ప్రముఖులు



**వేములవాడ,జూన్,12:ప్రజాజ్యోతి.** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ , ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి సచిన్ సావంత్ , మున్నూర్ కాపు కార్పొరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న వారికి ఆలయ అర్చకులు, వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ మండపంలో అర్చకులు, వేద పండి తు లు వేదాశీర్వచనం అందించి, తీర్థ ప్రసాదాలు సమర్పించారు. ఈ సం దర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీమతి ఎల్. రమాదేవి , డిప్యూటీ ఈవో భాస్కర్ శర్మ స్వామివారి శేషవస్త్రం, లడ్డూ ప్రసాదాన్ని అం దజేశారు. వారి వెంట ఏఈవో జి. అశోక్ కుమార్ , ప్రోటోకాల్ ఆలయ పర్యవేక్షకులు శ్రీ జి. శ్రీనివాస్ శర్మ , ఆలయ ఉద్యోగులు, వేద పండితులు పాల్గొన్నారు.

## కేజీ టు పీజీ ఆవరణలో బిజెపి నాయకుల అల్పాహారం కార్యక్రమం



**గంభీరావుపేట జూన్12 (ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ కేంద్ర రాష్ట్ర , జిల్లా అధ్యక్షులు మరియు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ అన్న గారి ఆదేశాల మేరకు గంభీరావుపేట మండల కేంద్రంలో మీ కేజీ టు పీజీ ఆవరణలో బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేశ్, బిజెపి నాయకులతో కలిసి టిఫిన్ బైఠక్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ టిఫిన్ బైఠక్ ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ పొన్నాల తిరుపతి రెడ్డి గారు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ప్రధానమంత్రి గౌరవ శ్రీ నరేంద్ర మోడీ గారి పాలన 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సేవ స్ఫూర్తి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా మనబడి – మన బాధ్యత లో భాగంగా స్వచ్ఛ పాఠశాల కార్యక్రమంలో ప్రతి కార్యకర్త నాయకుడు బాధ్యతగా , విధిగా శనివారం రోజున అన్ని గ్రామాలలో పాఠశాలలను శుభ్రం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవ స్ఫూర్తి జిల్లా కోకన్వీనర్ డాక్టర్ సత్యనారాయణ సర్పంచ్ రాజిరెడ్డి బండ దేవయ్య ఉపాధ్యక్షులు నర్సింలు ఎలేందర్ మాజీ ఎంపిటిసి రాజేందర్ రెడ్డి నాయకులు గంటా అశోక్ పత్తి స్వామి సర్వోత్తమ్ రాజు శ్రీనివాస్ దేవేందర్ యాదవ్ చంద్రం యాదవ్ సత్యం తిరుపతి దేవరాజ్ మల్లేష్ గౌడ్ నర్సింలు దేవా గౌడ్ రమేష్ నవీన్ ఎల్లం రాజు స్వామి రాజు నాయకులు పాల్గొన్నారు.

## గర్రెపల్లిలో గుడుంబాపై ఉక్కుపాదం

**– ఇద్దరు మహిళల అరెస్ట్.. 10 లీటర్ల నాటుసారాయి, 20 కిలోల బెల్లం స్వాధీనం**



**సుల్తానాబాద్, జూన్ 12 (ప్రజా జ్యోతి):** గర్రెపల్లి గ్రామంలో గుడుంబా తయారీ, విక్రయాలపై ఎక్సైజ్ శాఖ అధికారులు ఉక్కుపాదం మోపారు. గుడుంబా విక్రయిస్తున్నారనే విశ్వసనీయ సమాచారంతో శుక్రవారం నిర్వహించిన సంయుక్త దాడుల్లో ఇద్దరు మహిళలను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి 10 లీటర్ల నాటుసారాయి, 20 కిలోల బెల్లంను స్వాధీనం చేసుకున్నారు. ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు తిమ్మాపూర్ ఎక్సైజ్ సీఐ బాబా ఆధ్వర్యంలో అధికారులు గ్రామంలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా గుడుంబా తయారీకి సిద్ధంగా ఉంచిన సుమారు 400 లీటర్ల బెల్లం పానకాన్ని గుర్తించి అక్కడికక్కడే ధ్వంసం చేశారు. నిందితులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ అధికారులు మాట్లాడుతూ, గుడుంబా తయారీ, విక్రయం, రవాణా వంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజారోగ్యానికి ముప్పుగా మారుతున్న గుడుంబా నిర్మూలనకు ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఎవరైనా అక్రమ మద్యం తయారీ లేదా విక్రయాలపై సమాచారం అందిస్తే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. దాడుల్లో సుల్తానాబాద్ ఎస్సై చిరంజీవి, కరీంనగర్ అర్బన్, తిమ్మాపూర్, రూరల్ ఎక్సైజ్ సిబ్బందితో పాటు సురేష్, ఆసిఫ్, అనిల్, శ్రీనివాస్, కోటేశ్వర్, చైతన్య, రవి, స్రవంతి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

**– ప్రభుత్వ విప్ సహకారం తో కొలనూర్ లో సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ**



**కొనరావుపేట, జూన్.12(ప్రజాజ్యోతి)** నిరుపేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. అనారోగ్య కారణాలతో ఆస్పత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీ పెట్టుకున్న కోనరావుపేట మండలం కొలనూరు గ్రామానికి చెందిన దానవేని పరుశరాములు, 60 వేలు పురం లావణ్య,30 వేల రూపాయల చెక్కులను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ అనారోగ్యం మరియు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిది ఎంతో భరోసానిస్తుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో వీరబోయిన తిరుపతి యాదవ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మెరుగు చందు , దేవేందర్ యాదవ్, గణేష్, దేవయ్య, వెంకటేష్, పరమేష్ ,వినోద్, మహేష్, బాబు, చంద్రయ్య,నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కండ్లపల్లిలో ఘనంగా 'బడిబాట'

**బీర్‌పూర్, జూన్12 (ప్రజా జ్యోతి):** గ్రామంలోని ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా శుక్రవారం కండ్లపల్లి గ్రామంలో 'బడిబాట' కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, యువకులు మరియు విద్యార్థులు కలిసి గ్రామంలో ఇంటింటికీ తిరిగారు. పాఠశాల వయస్సు గల పిల్లలను బడిలో చేర్పించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. గ్రామంలోని ప్రతి బిడ్డను పాఠశాలకు పంపి, ప్రభుత్వ వసతులను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.



# సర్కార్ బడి పదిలమేనా..?



**–అర్హత పొందిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాల పిల్లలపై పూర్తి శ్రద్ధ వహిస్తున్నారా..?**

**– ప్రభుత్వ ఉపాధ్యాయులు జీతాల కోసమే పనిచేస్తున్నారా..?**

**మెట్ పల్లి, జూన్ 12, ప్రజా జ్యోతి:** ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రజల్లో రోజురోజుకు అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడం, తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల వైపు మొగ్గు చూపడం ఆందోళన కలిగిస్తోంది. ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి పాఠశాలల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నప్పటికీ, కొన్ని చోట్ల విద్యా ప్రమాణాలు ఆశించిన స్థాయిలో లేకపోవడం విమర్శలకు తావిస్తోంది. ఉన్నత అర్హతలు కలిగిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్నప్పటికీ, విద్యార్థుల అభ్యాస ఫలితాలు మాత్రం ప్రశ్నార్థకంగా మారుతున్నాయని పలువురు అభిప్రాయపడు తున్నారు. విద్యార్థుల పట్ల పూర్తి స్థాయిలో శ్రద్ధ చూపుతున్నారా పాఠ్యాం శాల బోధనతో పాటు నైతిక విలువలు, క్రమ శిక్షణ, భవిష్యత్ లక్ష్యాలపై మార్గనిర్దేశం చేస్తున్నారా? అనే అంశాలపై చర్చ జరుగుతోంది .ప్రభుత్వ ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారు. వారి సేవలు కేవలం జీతాలకు పరిమితం కాకుండా, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యతగా భావించాల్సిన అవసరం ఉందని విద్యావేత్తలు సూచిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల విశ్వాసం పెరగాలంటే ఉపాధ్యాయులు, అధికారులు, తల్లిదండ్రులు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడు తున్నారు. సర్కార్ బడి నిజంగా పదిలంగా ఉండాలంటే విద్యా ప్రమా ణాలు మరింత మెరుగుపడాలని ప్రజలు కోరుతున్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపుతో "మన బడి" మన బాధ్యత"

**– భారతీయ జనతా పార్టీ టిఫిన్ బైటాక్ కార్యక్రమం.**



**కొనరావుపేట, జూన్.12(ప్రజాజ్యోతి)** నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి 12 ఏలు పూర్తి చేసుకున్న సందర్భంగా. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆదేశాల మేరకు మనబడి మన బాధ్యత స్వచ్ఛ పాఠశాల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాడు కోనరావుపేట మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో టిఫిన్ బైటాక్ కార్యక్రమాన్ని కొనరావుపేట భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చా రు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర నాయకులు లింగంపల్లి శంకర్, ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలతో కలిసి టిఫిన్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశంలో విద్య పరిశుభ్రత మౌలిక సదుపాయాల అభివృద్ధికి కొరకై విశేష ప్రాధాన్యత లభిస్తుంది అన్నారు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య మెరుగైన వస తులు అందించేందుకు భారతీయ జనతా పార్టీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విద్యార్థుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ గత సంవత్సరం కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు 20వేల సైకిలను ఉచితంగా పంపిణీ చేయడం గొప్ప విషయమని పేర్కొన్నారు. అలాగే పదవ తరగతి విద్యార్థుల పరీక్ష ఫీజులను సైతం తన వ్యక్తిగత వేతనం ద్వారా చెల్లించడం వారు విద్యార్థుల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. ఈ ఏడాది కూడా ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగించనున్నట్లు తెలిపారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందించేందుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ ముందుంటారని అన్నారు. అలాగే స్వచ్ఛ పాఠశాల కార్యక్రమం శనివారం రోజున అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిం చాల ని సూచించారు. ఈ కార్యక్రమంలో. మండల ఉపాధ్యక్షులు చింతల పరశురాములు, కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్, చల్ల జితేందర్ రెడ్డి, కదర్ల వికాస్, మల్లెబోయిన విజయ్, గ్రామ శాఖ బూత్ అధ్యక్షులు శంకర్ ,చౌటుపల్లి వెంకటి, కస్తూరి రాజేందర్ ,మల్లేశం, శంకర్ ,మరియు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## మల్కాపేట రామాలయంలో మాజీ ఎమ్మెల్యే పూజలు.



**కొనరావుపేట, జూన్.12(ప్రజా జ్యోతి)** కోనరావుపేట మండలం మామిడిపల్లి మల్కపేట గ్రామాలలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మలకపేట గ్రామంలోని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, నిర్మించినటువంటి పాఠశాలను సందర్శించారు. అతని వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు సర్పంచులు ఉపసర్పంచ్లు నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## సూపరింటెండెంట్‌గా కొనసాగింపు.. డా. శ్రీధర్‌కు ఘన సన్మానం



**పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 12 ప్రజా జ్యోతి!** పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. శ్రీధర్‌కు శుక్రవారం ఘన సన్మానం నిర్వహించారు. ఇటీవల జరిగిన బదిలీలలో భాగంగా సుల్తానాబాద్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు బదిలీ అయిన డా. శ్రీధర్ బదిలీని ప్రభుత్వం రద్దు చేసి తిరిగి పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా కొనసాగించాలని నిర్ణయించింది. ఈ సందర్భంగా డా. శ్రీధర్ తన పునర్నియామకానికి సహకరించిన పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ శ్రీ విజయరమణారావు, జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష, మున్సిపల్ చైర్మన్ నుగిళ్ల మల్లయ్యలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జిల్లా టీఎన్‌జీవోస్ అధ్యక్షుడు, ఎంప్లాయీస్ జేఏసీ చైర్మన్ బొంకూరి శంకర్, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి రంగారెడ్డి కలిసి డా. శ్రీధర్‌ను శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ డా. శ్రీధర్ జిల్లాలో వైద్య సేవల మెరు ఓగుదల, ఆసుపత్రి అభివృద్ధి, రోగులకు నాణ్యమైన వైద్య సేవ లందించడంలో విశేష కృషి చేశారని కొనియాడారు. ఆయన నాయకత్వంలో జిల్లా ఆసుపత్రి మరింత అభివృద్ధి సాధించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వినవంక పోలీసుల కఠిన చర్యలు.. ఇసుక వేలంతో ప్రభుత్వానికి రూ. 2.48 లక్షల ఆదాయం



**వీణవంక, జూన్ 12 (ప్రజాజ్యోతి )** ఇసుక అక్రమ రవాణాపై వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి కఠిన చర్యలు చేపట్టడంతో సీజ్ చేసిన ఇసుక డంపుల వేలం ద్వారా ప్రభుత్వానికి రూ. 2.48 లక్షల ఆదాయం సమకూరింది. ఇటీవల మండల పరిధిలో అక్రమంగా తరలిస్తున్న ఇసుకను ఎస్ఐ ఆవుల తిరుపతి ఆధ్వర్యంలో పోలీసులు స్వాధీనం చేసుకుని పోతిరెడ్డిపల్లి వద్ద ఎమ్మార్వో కార్యాలయం ఆధీనంలో డంపులుగా నిల్వ చేశారు. అనంతరం రెవెన్యూ అధికారులు ఆ ఇసుక డంపులను బహిరంగ వేలం నిర్వహించారు. ఈ వేలంలో మొత్తం 54 ట్రిప్పుల ఇసుకకు రూ. 2 లక్షల 48 వేల ఆదాయం వచ్చినట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు. అక్రమ ఇసుక రవాణాపై ఎలాంటి రాజీ లేకుండా చర్యలు కొనసాగిస్తామని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అక్రమ ఇసుక రవాణాను అరికట్టడంలో పోలీసు, రెవెన్యూ శాఖల సమన్వయంతో చేపడుతున్న చర్యలు ఫలితాలను ఇస్తున్నాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## శ్రీ భీమేశ్వర స్వామివారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ ప్రముఖులు





**వేములవాడ,జూన్,12:ప్రజాజ్యోతి.** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ , ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి సచిన్ సావంత్ , మున్నూర్ కాపు కార్పొరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న వారికి ఆలయ అర్చకులు, వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం ఆలయ మండప ంలో అర్చకులు, వేద పండితులు వేదాశీర్వచనం అంది ంచి, తీర్థ ప్రసాదాలు సమర్పించారు.ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీమతి ఎల్. రమాదేవి , డిప్యూటీ ఈవో భాస్కర్ శర్మ స్వామివారి శేషవస్త్రం, లడ్డూ ప్రసాదాన్ని అందజేశ ారు.వారి వెంట ఏఈవో జి. అశోక్ కుమార్ , ప్రోటోకాల్ ఆలయ పర్యవేక్షకులు శ్రీ జి. శ్రీనివాస్ శర్మ , ఆలయ ఉద్యోగులు, వేద పండితులు పాల్గొన్నారు.

## పదవీ బాధ్యతలు స్వీకరించిన నాణ్యత విభాగాధిపతి ఎం.డి. ఆసిఫ్ యాసిన్



**రామగిరి, జూన్ 12 (ప్రజాజ్యోతి) :** రామగుండ౦ం-3 ఏరియా నాణ ్యత విభాగాధిపతిగా నియ౦ మితులైన ఎం.డి. ఆసిఫ్ యా సిన్ గురువారం రామ గుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ కు రిపోర్ట్ చేసి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆర్జీ ఓసీపీ-2 ఉపరితల గనిలో సేఫ్టీ ఆఫీసర్గా విధులు నిర్వహించిన ఆయన, ఇటీవల జరిగిన బదిలీలలో భాగ౦ంగా రామగుండం-3 ఏరియా నాణ్యత విభాగాధిపతిగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, ఉద్యోగులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# గర్రెపల్లిలో గుడుంబాపై ఉక్కుపాదం

### – ఇద్దరు మహిళల అరెస్ట్.. 10 లీటర్ల నాటుసారాయి, 20 కిలోల బెల్లం స్వాధీనం



**సుల్తానాబాద్, జూన్ 12 (ప్రజా జ్యోతి):** గర్రెపల్లి గ్రామంలో గుడుంబా తయారీ, విక్రయాలపై ఎక్సైజ్ శాఖ అధికారులు ఉక్కుపాదం మోపారు. గుడుంబా విక్రయిస్తున్నారనే విశ్వసనీయ సమాచారంతో శుక్రవారం నిర్వహించిన సంయుక్త దాడుల్లో ఇద్దరు మహిళలను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి 10 లీటర్ల నాటుసారాయి, 20 కిలోల బెల్లంను స్వాధీనం చేసుకున్నారు.ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు తిమ్మాపూర్ ఎక్సైజ్ సీఐ బాబా ఆధ్వర్యంలో అధికారులు గ్రామంలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా గుడుంబా తయారీకి సిద్ధంగా ఉంచిన సుమారు 400 లీటర్ల బెల్లం పానకాన్ని గుర్తించి అక్కడికక్కడే ధ్వంసం చేశారు. నిందితులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా ఎక్సైజ్ అధికారులు మాట్లాడుతూ, గుడుంబా తయారీ, విక్రయం, రవాణా వంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజారోగ్యానికి ముప్పుగా మారుతున్న గుడుంబా నిర్మూలనకు ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఎవరైనా అక్రమ మద్యం తయారీ లేదా విక్రయాలపై సమాచారం అందిస్తే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.దాడుల్లో సుల్తానాబాద్ ఎస్సై చిరంజీవి, కరీంనగర్ అర్బన్, తిమ్మాపూర్, రూరల్ ఎక్సైజ్ సిబ్బందితో పాటు సురేష్, ఆసిఫ్, అనిల్, శ్రీనివాస్, కోటేశ్వర్, చైతన్య, రవి, స్రవంతి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం.

### –ప్రభుత్వ విప్ సహకారం తో కొలనూర్ లో సి ఏం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ.



**కొనరావుపేట, జూన్.12(ప్రజాజ్యోతి)** నిరుపేద ప్రజలకు ముఖ్యమ ంత్రి సహాయనిధి ఒక వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ నాయక ులు అన్నారు. అనారోగ్య కారణాలతో ఆస్పత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీ పెట్టుకున్న కోనరావుపేట మండలం కొలనూరు గ్రామానికి చెందిన దానవేని పరుశం ాములు, 60 వేలు పురం లావణ్య,30 వేల రూపాయల చెక్కులను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ అనారోగ్యం మరియు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిది ఎంతో భరోసానిసు ్తందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో వీరబోయిన తిరుపతి యాదవ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మెరుగు చందు , దేవేందర్ యాదవ్, గణేష్, దేవయ్య, వెంకటేష్, పరమేష్ ,వినోద్, మహేష్, బాబు, చంద్రయ్య,నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సూపరింటెండెంట్‌గా కొనసాగింపు.. డా. శ్రీధర్‌కు ఘన సన్మానం



పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 12 ప్రజా జ్యోతి!

పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. శ్రీధర్‌కు శుక్రవారం ఘన సన్మానం నిర్వహించారు. ఇటీవల జరిగిన బదిలీలలో భాగంగా సుల్తానాబాద్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు బదిలీ అయిన డా. శ్రీధర్ బదిలీని ప్రభుత్వం రద్దు చేసి తిరిగి పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా కొనసాగించాలని నిర్ణయించింది. ఈ సందర్భంగా డా. శ్రీధర్ తన పునర్నియామకానికి సహకరించిన పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ శ్రీ విజయరమణారావు, జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష, మున్సిపల్ చైర్మన్ నుగిళ్ల మల్లయ్యలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం జిల్లా టీఎన్‌జీవోస్ అధ్యక్షుడు, ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ బొంకూరి శంకర్, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి రంగారెడ్డి కలిసి డా. శ్రీధర్‌ను శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ డా. శ్రీధర్ జిల్లాలో వైద్య సేవల మెరుగుదల, ఆసుపత్రి అభివృద్ధి, రోగులకు నాణ్యమైన వైద్య సేవలందించడంలో విశేష కృషి చేశారని కొనియాడారు. ఆయన నాయకత్వంలో జిల్లా ఆసుపత్రి మరింత అభివృద్ధి సాధించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపుతో "మన బడి" మన బాధ్యత

– భారతీయ జనతా పార్టీ టిఫిన్ బైటాక్ కార్యక్రమం.





కొనరావుపేట, జూన్.12(ప్రజాజ్యోతి) నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి 12 ఏలు పూర్తి చేసుకున్న సందర్భంగా. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆదేశాల మేరకు మనబడి మన బాధ్యత స్వచ్ఛ పాఠశాల కార్యక్ర మంలో భాగంగా శుక్రవారం నాడు కోనరావుపేట మండల కేంద్ర ంలో ప్రభుత్వ పాఠశాలలో టిఫిన్ బైటాక్ కార్యక్రమాన్ని కొనరావుపేట భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర నాయకులు లింగంపల్లి శంకర్ , ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలతో కలిసి టిఫిన్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశంలో విద్య పరిశుభ్రత మౌలిక సదుపాయాల అభివృద్ధి కొరకై విశేష ప్రాధాన్యత లభిస్తుంది అన్నారు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య మెరుగైన వసతులు అందించేందుకు భారతీయ జనతా పార్టీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విద్యార్థుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ గత సంవత్సరం కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని ప్రభుత ్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు 20వేల సైకిలను ఉచితంగా పంపిణీ చేయడం గొప్ప విషయమని పేర్కొన్నారు. అలాగే పదవ తరగతి విద్యార్థుల పరీక్ష ఫీజులను సైతం తన వ్యక్తిగత వేతనం ద్వారా చెల్లించడం వారు విద్యార్థుల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. ఈ ఏడాది కూడా ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు సైకళ్ళు పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగించనున్నట్లు తెలిపారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందించేందుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ ముందుంటారని అన్నారు. అలాగే స్వచ్ఛ పాఠశాల కార్యక్రమం శనివారం రోజున అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహి ంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో. మండల ఉపాధ్యక్షులు చింతల పరశురాములు, కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్, చల్ల జితేందర్ రెడ్డి, కదర్ల వికాస్, మల్లెబోయిన విజయ్, గ్రామ శాఖ బూత్ అధ్యక్షులు శంకర్ ,చౌటుపల్లి వెంకటి, కస్తూరి రాజేందర్ ,మల్లేశం, శంకర్ ,మరియు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# కేంద్ర విద్యాశాఖ మంత్రిని తొలగించాలి

– కాంగ్రెస్ నాయకులు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

–ఐఐటీ పరీక్షల్లో అవకతవకలపై ఎన్ఎస్‌యూఐ ఆందోళన





కరీంనగర్ కలెక్టరేట్.జూన్ 12( ప్రజాజ్యోతి ) దేశ ప్రతిష్టాత్మకమైన నీట్, ఐఐటీ పరీక్షల్లో చోటుచేసుకుంటున్న అవకతవకలు దేశ ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా. వి. నరేం దర్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. కరీంనగర్‌లోని తెలంగాణ చౌక్ వద్ద ఎన్ఎస్‌యూఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.డి. ఇమ్రా న్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, నీట్ పరీక్షను రద్దు చేసి మళ్లీ నిర్వహించడం విద్యా వ్యవస్థకు అవమానకరమని అన్నారు. పరీక్షల నిర్వహణలో సాంకేతిక లోపాలు, సర్వర్ సమస్యలు, పర్యవేక్షణ లోపాలు విద్యార్థుల భవిష్య త్తును ప్రమాదంలోకి నెడుతున్నాయని విమర్శించారు. ప్రపంచవ్యాప్తంగా భారత విద్యా వ్యవస్థకు ఉన్న గౌరవం ఇటు వంటి ఘటనల వల్ల దెబ్బతింటోందని పేర్కొన్నారు. కార్పొరేష న్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడ ుతూ, చరిత్రలో తొలిసారిగా ఐఐటీ అడ్వాన్స్డ్ ప్రశ్నపత్రం లీక్ కావడం అత్యంత బాధాకరమని అన్నారు. పరీక్షల నిర్వహణలో జరిగిన తప్పిదాలపై బాధ్యత వహిస్తూ సంబంధిత సంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్ఎస్‌యూఐ నేత ఎం.డి. ఇమ్రాన్ మాట్లాడుతూ, నీట్ పరీక్షల నిర్వహణలో జరిగిన వైఫల్యా లకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. జాతీయ స్థాయి పరీక్షల నిర్వహ ణలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. నేతలు మాట్లాడుతూ, సీబీఎస్ఈ 10వ, 12వ తరగతి ఫలితాల ప్రకటనలో కూడా అనేక లోపాలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడే విధంగా వ్యవహరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అభివృద్ధి పథంలో పయనిస్తున్న భారతదేశంలో విద్యా వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం దెబ్బతినడం ఆందోళనకరమని పేర్కొన్న వారు, జాతీయ స్థాయి పరీక్షలను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రావణ్ నాయక్, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, సిటీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రజిత రెడ్డి, చింతల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కిమ్ ఫహద్, గుర్రం వాసు గౌడ్, రెహమాన్, రమేష్, విక్రమ్, ఎండి అయాన్, సిహెచ్ చేతన్ రెడ్డి, సోఫియాన్, అన్సారీ, అనిల్, రేవంత్ పాల్గొన్నారు.

# ఎంఆర్పీ కంటే అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు

–ఎరువుల దుకాణాలు తనిఖీలు – ఇన్చార్జి ఏవో దుర్గరాజు



కొనరావుపేట, జూన్.12(ప్రజాజ్యోతి) రైతులకు ఎరువులు, పురుగుల మందులను ఎంఆర్పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఇంచార్జ్ ఏవో దుర్గారాజ్, హెచ్చరించారు. శుక్రవారం కోనరావుపేట మండల కేంద్రంతో పాటు, నిమ్మపల్లి గ్రామంలోని ఎరువులు, విత్తనాల దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాలకు సంబ ంధించిన లైసెన్సులు, రికార్డులు, స్టాక్ వివరాలను పరిశీలిం చారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించాలని దుకాణదారులకు సూచించారు. నకిలీ విత్తనాల విక్రయాలకు పాల్పడితే డీలర్‌షిప్‌ను రద్దు చేస్తామని హెచ్చరించారు. ప్రతి దుకాణంలో విత్తనాలు, ఎరువుల ధరలు మరియు స్టాక్ వివరాలను స్పష్టంగా ప్రదర్శించే బోర్డులు ఏర్పాటు చేయాలని, లైసెన్సులను సకాలంలో రెన్యూవల్ చేసుకోవాలని సూచించార ు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా రశీదు తీసుకోవాలని, లైసెన్స్ పొందిన దుకాణాల నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. కొనుగోలు చేసిన విత్తనాల రకం, బిల్లులను పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపర చుకోవాలని తెలిపారు. అనుమతి లేని విత్తనాల విక్రయాలు జరిగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# శాతవాహన అర్థ శాస్త్ర విభాగంలో పి. శ్రీనివాస్ కి పరిశోధక పట్టాలి



కరీంనగర్ టౌన్, జూన్ 12( ప్రజాజ్యోతి ) శాతవాహన విశ్వవిద్యాలయంలోని విశ్వవిద్యాలయ కళలు, సామాజికశాస్త్ర కళాశాల లోని అర్థ శాస్త్ర విభాగంలో డాక్టరేట్ డిగ్రీ నిపరిశోధక విద్యార్థి పి. శ్రీనివాస్ కి అందజేశారు. తన పరిశోధన గ్రంథం "సొసైయో ఎకనామిక్ కండిషన్స్ అఫ్ అగ్రికల్చరల్ లబోరర్స్ అఫ్ పెద్దపల్లి డిస్ట్రిక్ట్" పెద్దపల్లి జిల్లాలో వ్యవసాయ కార్మికుల సామాజిక – ఆర్థిక పరిస్థితులు "అనే అంశం తీసుకొని అర్థ శాస్త్ర బి ఓ ఎస్ ఆచార్య వరప్రసాద్ పర్యవేక్షణలో పరిశోధన చేసి బహిరంగ మౌఖిక పరీక్షలో నిరూపించించిన గ్రందానికి డాక్టరేట్ డిగ్రీకి (పరిశోధక పట్టా) అర్హత సాధించినట్లు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి డా. డి. సురేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఈ డిగ్రీకి సహకరించిన అర్థ శాస్త్ర విభాగాధిపతి డా. కే. శ్రీవాణికి, విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఉమేశ్ కుమార్ కి రిజిస్ట్రార్ సతీష్ కుమార్ కి, అధ్యాపకులకు పరిశోధక విద్యార్థి కృతజ్ఞతలు తెలియజేశారు.

## అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల కొరడా

**- రెండు ట్రాక్టర్లు స్వాధీనం**




కరీంనగర్ క్రైం, జూన్ 12, ప్రజాజ్యోతి: అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను కరీంనగర్ రూరల్ పోలీసులు శుక్రవారం పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు.గ్రామాల్లో నిర్వహించిన పెట్రోలింగ్ సందర్భంగా ఈ చర్య చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.పోలీసుల వివరాల ప్రకారం చేగుర్తి గ్రామానికి చెందిన చామనపల్లి శ్రీనివాస్ మానేరు వాగు నుంచి అక్రమంగా ఇసుకను తవ్వి ట్రాక్టర్లో కరీంనగర్ వైపు తరలిస్తుండగా తీగలగుట్టపల్లి వద్ద రూరల్ పోలీసులు పట్టుకున్నారు.అలాగే కిసాన్‌నగర్‌కు చెందిన వీర్ల సంపత్ మానేరు వాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా బొమ్మకల్ గ్రామంలోని చల్మెడ ఆసుపత్రి సమీపంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఈ ఘటనల్లో ఉపయోగించిన రెండు ట్రాక్టర్లను సీజ్ చేసిన పోలీసులు నిందితులపై కేసులు నమోదు చేసి తదుపరి చర్యల నిమిత్తం కోర్టుకు పంపించారు.అక్రమ ఇసుక రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే సస్పెక్ట్ షీట్లు కూడా తెరుస్తామని కరీంనగర్ రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.జిల్లాలో అక్రమ ఇసుక రవాణాపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని ఆయన తెలిపారు.

## మన బడి మన బాధ్యత బుర్ర శేఖర్ గౌడ్ బీజేపీ వేములవాడ అర్బన్ అధ్యక్షులు




**వేములవాడ,జూన్.12:ప్రజాజ్యోతి.**వేములవాడ అర్బన్ మండలం సంకెపల్లి గ్రామంలో ప్రభుత్వ పా ఠశాల నందు వేములవాడ బీజేపీ అర్బన్మండలఅధ్యక్షులు బుర్రశే ఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి 12 సంవత్సరాల పాలన పూర్తయిన సందర్భంగా అత్యధిక కాలం దేశ ప్రధాని గా చేసిన నరేం ద్ర మోడీ ప్రవేశపె ట్టిన పథకం లు దేశప్రజలకు ఎంతో ఉపయోగం పడుచున్నవికేం ద్రహోంశాఖసహాయ మంత్రి బండి సంజయ్ కు మార్ ప్రధాని అడుగు జాడలలో నడుస్తూ ప్రభుత్వపాఠశాలలో చ దువు కొనుచ న్న విద్యార్థిని లకు ఊశితముగాపుస్తకాలుఇవ్వడమే కాకుండా సైకిల్ లు పంపిణీ చేశా రు బండి సంజయ్ పిలుపు తో గ్రామా ,గ్రామాలలో ప్రభుత్వ పాఠ శాలలు శుభ్రం చేయడం జరిగింది ఈకార్యక్రమంలోగ ొపా టి.సురేంద ర్రావు,గొట్టెరామ చంద్రం ,జిల్లాకౌన్సిల్ మెంబర్, చింత ొపల్లి వెంక టేశ్వరరావు నాయకులు జింక అనిల్ చంద్రగిరి ప్రశాంత్ గుండె కార్ల లక్ష్మణ్ సురువు వెంకట్ రాజు చింతపల్లి మోహన్ రావు చల్ల నరసయ్య అంజన్న యాద వ్ రెడ్డవేని రాజు పోచంపల్లి భా ను మంజెడి రాంబాబు పల్లె బో యిన శేఖర్ సంజీవరెడ్డి చింత కుంట నరసయ్య చిట్ల అంజయ్య మరిపెద్ది వికాస్ కంసాని రాము చెర్ల దేవరాజు రెడ్డవేని శ్రీనివాస్ పెరుగు ప్రవీణ్ తుమ్మల సైర్నాథ్ నాయకులు కార్యకర్తలు పాల్గొ న్నారు

# క్యాన్సర్‌పై మనోధైర్యమే గొప్ప ఆయుధం

**- యశోద ఆసుపత్రి ప్రముఖ కేన్సర్ వైద్య నిపుణుడు డాక్టర్ రామకృష్ణ ప్రసాద్**

కరీంనగర్ టౌన్,జూన్ 12( ప్రజాజ్యోతి ) క్యాన్సర్‌ను జయించడంలో వైద్య చికిత్సతో పాటు రోగిలో ఉండే మనోధైర్యం అత్యంత కీలకమని సికింద్రాబాద్ యశోద ఆసుపత్రి ప్రముఖ కేన్సర్ వైద్య నిపుణుడు డాక్టర్ రామకృష్ణ ప్రసాద్ అన్నారు. కరీంనగర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యశోద ఆసుపత్రి రేడియేషన్ ఆంకాలజీ విభాగంలో దేశంలోనే తొలిసారిగా అత్యాధునిక 'హైపర్‌సైట్' సాంకేతికతను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ సదుపాయం సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో మాత్రమే అందుబాటులో ఉందని పేర్కొన్నారు. ఈ సాంకేతికత ద్వారా క్యాన్సర్ కణాలు ఉన్న ప్రాంతాన్ని అత్యంత ఖచ్చితంగా గుర్తించి, ఆ భాగానికే కిరణ చికిత్స అందించడంతో ఆరోగ్యకరమైన అవయవాలపై దుష్ప్రభావాలు చాలా తక్కువగా ఉంటాయని వివరించారు. క్యాన్సర్‌ను




ప్రారంభ దశలోనే గుర్తిస్తే పూర్తిస్థాయిలో నయం చేసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఆసుపత్రి తరఫున ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. హైపర్‌సైట్ సాంకేతికతతో ఇప్పటికే పలువురు రోగులకు విజయవంతంగా చికిత్స అందించామని తెలిపారు. కరీంనగర్‌తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ ఆధునిక వైద్య సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో యశోద ఆసుపత్రి ప్రతినిధులు శ్రీకాంత్, మహేందర్ పాల్గొన్నారు.

## కౌమార యువతలో జీవన నైపుణ్యాలను పెంపొందించాలి

**- లయన్ జిల్లా గవర్నర్ కోదండరామ్ సింహరాజు**




కొత్తపల్లి, జూన్ 12( ప్రజాజ్యోతి )యువభారతంలోని అతి ముఖ్యమైన విభాగం అయిన కౌమార యువతలో సరైన ఆధునిక జీవన నైపుణ్యాలు పెంపొందిస్తేనే రేపటి భారతదేశానికి సమర్థవంతమైన నాయకత్వం లభిస్తుందని లయన్ జిల్లా గవర్నర్ లయన్ సింహరాజు కోదండరామ్ అన్నారు. శుక్రవారం స్థానిక సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల ప్రాంగణంలో శాతవాహన లయన్స్ క్లబ్ నిర్వహించిన ప్రతిష్ఠాత్మక రెండు రోజుల లయన్స్ క్వెస్ట్ టీచర్ ట్రైనింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమా కి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ టీన్ ఏజ్ యువత శరీరంలో వచ్చే హార్మోనల్ మార్పులకు అనుగుణంగా వారి మానసిక స్థాయిని సరైన పద్ధతిలో మార్గదర్శనం చేయడానికి లయన్స్ క్వెస్ట్ శిక్షణ ఉపయోగపడుతుందని తెలిపారు. కౌమార యువత వ్యక్తిగత శారీరక, మానసిక, భావోద్వేగ సమతుల్యత సాధించేందుకు చదువుతో పాటు వ్యక్తిత్వ వికాస శిక్షణ అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని లయన్స్ క్వెస్ట్ శిక్షణను ఏర్పాటు చేసేతున్నామని తెలుపుతూ ఈ టీచర్ల శిక్షణ తరగతులను ప్రారంభించారు. విశిష్ట అతిథిగా హాజరైన లయన్ ఎం భద్రేశం మాట్లాడుతూ మార్కులు, ర్యాంకుల చుట్టు తిరుగుతున్న నేటి విద్యావిధానంలో పరిపూర్ణ వ్యక్తిత్వ నిర్మాణానికి కృషి జరగడం లేదని తెలిపారు. మన పునాదులను నేటి టీన్స్‌కు పరిచయం చేయాల్సినఅవసరమ ుందన్నారు. సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల చైర్మన్ లయన్ డా.పి.ఫాతిమా రెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయి నిపుణులు తయారు చేసిన అంశాలతో కూడిన శిక్షణ అవకాశాన్ని తాము సద్వినియోగం చేసుకుంటామని చెప్పారు. చైర్మన్ లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ నేటి విద్యార్థి చుట్టు సహచరులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పౌర సమాజం వలయం ఏర్పడిందని, దీని ప్రాముఖ్యతను పిల్లలకు అవగాహన కల్పించాలని సూచించారు. సభాధ్యక్షత వహించిన లయన్ పి.ప్రవీణ్ మాట్లాడుతూ 5 లక్షల రూపాయలు వెచ్చించి చేస్తున్న లయన్స్ క్వెస్ట్ టీచర్ల శిక్షణకు ఈ పాఠశాల అర్హత సాధించడం హర్షణీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డితో పాటు శాతవాహన లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు ఎం.మహేందర్, జిఎల్‌టీ కోఆర్డినేటర్ ఈ.రమేష్, రీజియన్ చైర్మన్ లయన్ వి.జగదీశ్వర చారి, కార్యదర్శి లయన్ జి.చంద్ర శేఖర్, కోశాధికారి లయన్ పి.సురేందర్, లయన్ ఎన్.వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ

**తిమ్మాపూర్ జోన్ 12 ( ప్రజా జ్యోతి ) :-** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి పాల ఉత్పత్తి దారుల సంస్థ ఎం పి ఐ సభ్యుల యొక్క 9వ అలాగే 10 తరగతి చదువుతున్న విద్యార్థులకు తొమ్మిది మంది కి ఉపకర వేతనాలను కరీంనగర్ డైరీ మేనేజర్ సుధాకర్ సంస్థ అధ్యక్షులు పోతుగంటి సంపత్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో రూట్ సూపర్వైజర్ మల్లారెడ్డి సంస్థ పాలకవర్గ సభ్యులు రావుల మల్లేశం కొలకని రాజయ్య దుర్గశీ హేమావతి సెక్రటరీ గుంటి మధుకర్ సిబ్బంది చంద్రికా ఉత్పత్తిదారులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు పారమిత విద్యార్థులు



**కరీంనగర్ టౌన్, జూన్ 12 (ప్రజాజ్యోతి )**స్థానిక నగరంలోని పారమిత ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి కె. విశిష్ట మరియు 8వ తరగతి చదువుతున్న ఎ. నిహారిక 5 వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాలబాలికల బాక్సింగ్ పోటీలలో పాల్గొంటున్నారని ప్రధానోపాధ్యాయులు బాలాజీ తెలిపారు. ఇటీవల కరీంనగర్ పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలోజిల్లా బాక్సింగ్ క్రీడా సమాఖ్య అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాల బాలికల బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో పారమిత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కె. విశిష్ట 64-67 కేజీలు విభాగంలో 8 వ తరగతి చదువుతున్న విజ్ఞాన నిహారిక 46-49 కేజీల విభాగంలో అద్భుత ప్రతిభ కనబరచి శనివారం రోజున హైదరాబాద్ నగరంలోని ఆలె నరేంద్ర స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో తెలంగాణ బాక్సింగ్ చాంపియన్ షిప్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనబోతున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీల లో పాల్గొంటున్న విద్యార్థులను మరియు బాక్సింగ్ కోచ్ ఎ. రామకృష్ణ ను ప్రత్యేకంగా అభినందించారు, మరియు పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, వి.యు.ఎం.ప్రసాద రావు, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజి, కవిత ప్రసాద్ సమన్వయకర్త శ్రీనాథ్ లు అభినంధించారు .

# సద్ది తెచ్చుకుని...స్థానికులతో కలిసి...



- బువ్వ తింటూ... టిఫిన్ బైఠక్ లో పాల్గొన్న కేంద్ర మంత్రి
- రాజకీయాలకు అతీతంగా స్కూల్ ను క్లీన్ చేయాలని కోరిన కేంద్ర మంత్రి
- ఎంపీ అయ్యాక సమాజసేవకే ప్రాధాన్యతనిస్తున్నానని వెల్లడి

"స్వచ్ఛ పాఠశాల" పేరిట నేడు ఆయా పాఠశాలను క్లీన్ చేసేందుకు సిద్ధమైన కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థలు

**చిగురుమామిడి/జూన్ 12, ప్రజా జ్యోతి,** కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం 12 ఏళ్ల పాలనను పూర్తి చేసుకున్న నేపథ్యంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, శుక్ర వారం చిగురుమామిడి మండలం రేకొండ గ్రామ ఉన్నత పాఠశాలను సందర్శించారు. "స్వచ్ఛ పాఠశాల" కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులతో కలిసి పాఠశాల ఆవరణలో "టిఫిన్ బైఠక్" నిర్వహించారు. అక్కడికి వచ్చిన గ్రామస్తులు, కార్యకర్తలంతా తమ వెంట సద్ది తెచ్చుకుని రాగా బండి సంజయ్ సైతం స్వయంగా ఇంటి నుండి తెచ్చుకున్న టిఫిన్ క్యారియన్ ఓపెన్ చేసి వారితో కలిసి అల్పాహారం తిన్నారు. ఈ సందర్భంగా రేకొండ స్కూల్ తరగతులను శుభ్రం చేసే అంశంపై చర్చించారు. పేదల చదవుల నిలయమైన ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుంటూ శుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యతని చెప్పారు. అందులో భాగంగా మోదీ పిలుపు మేరకు రాజకీయాలకు అతీతంగా స్కూల్ ను క్లీన్ చేయాలని కోరారు. ఈనెల 16న ప్రతి గ్రామంలో పిల్లలంతా బడిలో చేరాలంటూ... ర్యాలీలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఎంపీ అయ్యాక తాను సమాజసేవకే ప్రాధాన్యతనిస్తున్నానని వెల్లడించారు. ఈ సందర్భంగా స్కూల్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు డైనింగ్ సౌకర్యం లేదని, పక్కనే ఉన్న ప్రాథమిక పాఠశాలలో తరగతి గదుల సమస్య ఉందని ఈ సందర్భంగా టీచర్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల డైనింగ్ కోసం రూ.5 లక్షల సాయం చేస్తానని హామీ ఇచ్చారు. అట్లాగే ప్రాథమిక పాఠశాలలో తరగతి గదుల నిర్మాణానికి, కుల సంఘాల భవన నిర్మాణానికి రూ.20 లక్షల సాయం చేస్తానని తెలిపారు. తొలి విడతగా రూ.10 లక్షలు అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం స్కూల్ లోని తరగతి గదులతోపాటు డైనింగ్ హాలును కూడా సందర్శించారు. స్కూల్ విద్యార్థులతో ముచ్చటించారు. టెన్త్ అత్యధిక మార్కులు సాధించిన రేకొండ స్కూల్ విద్యార్థులను అభినందించడంతోపాటు వారితో కలిసి ఫోటో దిగారు. ఈసారి కూడా ప్రభుత్వ స్కూళ్లలో టెన్త్ చదివే విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లు అందిస్తానని ప్రకటించారు. మోదీ పాలనా విజయాల బుక్ లెట్లను ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మిని అభినందించారు. మోదీ 12 ఏళ్ల పాలనా విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అల్లేపు సంపత్, వార్డు సభ్యులు, బిజెపి మండల అధ్యక్షుడు పోలోజు సంతోష్, బిజెపి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## వీణవంక పోలీసుల కఠిన చర్యలు.. ఇసుక వేలంతో ప్రభుత్వానికి రూ.2.48 లక్షల ఆదాయం



**వీణవంక, జూన్ 12 (ప్రజాజ్యోతి )**ఇసుక అక్రమ రవాణాపై వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి కఠిన చర్యలు చేపట్టడంతో సీజ్ చేసిన ఇసుక డంపుల వేలం ద్వారా ప్రభుత్వానికి రూ.2.48 లక్షల ఆదాయం సమకూరింది. ఇటీవల మండల పరిధిలో అక్రమ ంగా తరలిస్తున్న ఇసుకను ఎస్ఐ ఆవుల తిరుపతి ఆధ్వర్యంలో పోలీసులు స్వాధీనం చేసుకుని పోతిరెడ్డిపల్లి వద్ద ఎమ్మార్వో కార్యాలయం ఆధీనంలో డంపులుగా నిల్వ చేశారు. అనంతరం రెవెన్యూ అధికారులు ఆ ఇసుక డంపులను బహిరంగ వేలం నిర్వహించారు. ఈ వేలంలో మొత్తం 54 ట్రిప్పుల ఇసుకకు రూ.2 లక్షల 48 వేల ఆదాయం వచ్చినట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు. అక్రమ ఇసుక రవాణాపై ఎలాంటి రాజీ లేకుండా చర్యలు కొనసాగిస్తామని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసు కుంటామని ఆయన హెచ్చరించారు. అక్రమ ఇసుక రవాణాను అరికట్టడంలో పోలీసు, రెవెన్యూ శాఖల సమన్వయంతో చేపడుతున్న చర్యలు ఫలితాలను ఇస్తున్నాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## మల్కాపేట రామాలయంలో మాజీ ఎమ్మెల్యే పూజలు



**కొనరావుపేట, జూన్.12(ప్రజా జ్యోతి)** కోనరావుపేట మండలం మామిడిపల్లి మల్కపేట గ్రామాలలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మలకపేట గ్రామంలోని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, నిర్మించినటువంటి పాఠశాలను సందర్శించారు. అతని వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు సర్పంచులు ఉపసర్పంచ్లు నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## వివాహిత ఆత్మహత్య



**కాల్వ శ్రీరాంపూర్ జూన్ 12 (ప్రజా జ్యోతి)** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని. మీర్జంపేట్ గ్రామానికి చెందిన. కెక్కర్ల లత 45 అనే యువతి. శుక్రవారం మధ్యాహ్నం. ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది .ఆత్మహత్యకు సంబంధించిన వివరాలు తెలియరాలేదు. మృతురాలికి భర్త కెక్కర్ల రాజమల్లుకుమారుడు కుమార్తె ఉన్నారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనతో మెరుగైన సమాజం సాధ్యం

**- న్యాయమూర్తి వై.జానకి,**



ఎండపల్లి, జూన్ 12, ప్రజా జ్యోతి సమాజంలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలనతోనే మెరుగైన సమాజం సాధ్యపడుతుందని, ధర్మపురి జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి వై జానకి అన్నారు,జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామంలో ప్రపంచ బాల కార్మిక నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం రోజున నిర్వహించిన బాల కార్మిక చట్టాలపై అవగాహన కార్యక్రమానికి ధర్మపురి జూనియర్ సివిల్ కోర్ట్ న్యాయమూర్తి వై జానకి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. 14 సంవత్సరాల్లోపు బాలలు బాల్య దశలో వెట్టి చాకిరిలో ఉండకూడదన్న లక్ష్యంతో రాజ్యాంగం పొందుపర్చిన చట్టాలను సద్వినియోగం చేసుకోవలన్నారు.బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించి విద్యాబుద్ధులు నేర్పించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంద న్నారు. ఈ కార్యక్రమంలో,గ్రామ సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి,ధర్మపురి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, బందెల రమేష్, ప్రధాన కార్యదర్శి, రామడుగు రాజేష్,ధర్మపురి సి ఐ ,ఎ రాం నర్సింహారెడ్డి, జిల్లా సహాయ కార్మిక శాఖ అధికారి అనిల్ కదం, ఎస్ ఐ. పి ఉదయ్ కుమార్,బారీ సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు,

# కండ్లపల్లిలో ఘనంగా 'బడిబాట'



బీర్‌పూర్, జూన్ 12 (ప్రజా జ్యోతి): గ్రామంలోని ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా శుక్రవారం కండ్లపల్లి గ్రామంలో 'బడిబాట' కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, యువకులు మరియు విద్యార్థులు కలిసి గ్రామంలో ఇంటింటికీ తిరిగారు. పాఠశాల వయస్సు గల పిల్లలను బడిలో చేర్పించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. గ్రామంలోని ప్రతి బిడ్డను పాఠశాలకు పంపి, ప్రభుత్వ వసతులను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.



# ప్రైవేట్ ఆస్పత్రుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి..

- జాప్యం తావు లేకుండా చూడాలి..
- మూడు నెలల్లో ప్రక్రియ పూర్తి కావాలి..
-సమస్యల పరిష్కారానికి హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయాలి..
- జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా



కరీంనగర్ బ్యూరో.జూన్ 12 ( ప్రజాజ్యోతి ) జిల్లాలో ప్రైవేట్ ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాత్రి కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ యాక్ట్-2010 అమలు, ప్రైవేట్ ఆసుపత్రుల రిజిస్ట్రేషన్లు, అనుమతుల జారీ ప్రక్రియపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ సందర్భంగా ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత సులభతరం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. ఆసుపత్రుల యాజమాన్యాలు ఇబ్బందులు ఎదుర్కోకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న ఆసుపత్రులను సంబంధిత అధికారులు సంయుక్తంగా సమన్వయంతో తనిఖీలు చేయాలని సూచించారు. అవసరమైన మౌలిక సదుపాయాలు, భద్రతా ప్రమాణాలు, అగ్నిమాపక శాఖ, కాలుష్య నియంత్రణ మండలి తదితర శాఖల అనుమతులను పరిశీలించిన అనంతరం మాత్రమే నిరభ్యంతర ధ్రువీకరణ పత్రాలు (ఎన్ఓసీలు) జారీ చేయాలని ఆదేశించారు. రిజిస్ట్రేషన్ దరఖాస్తుల పరిశీలనలో ఎలాంటి జాప్యం చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలని, ప్రతి దరఖాస్తును నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మూడు నెలల లోపల రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు ఎదుర్కొనే సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్‌ను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. హెల్ప్‌లైన్ ద్వారా ఇతరత్రా ఇబ్బందులు..రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సంబంధించిన సందేహాలు, సాంకేతిక సమస్యలు, అనుమతుల అంశాలపై మార్గదర్శకత్వం అందించాలని పేర్కొన్నారు. జిల్లాలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేందుకు ప్రైవేట్ వైద్య సంస్థలు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ తెలిపారు. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ యాక్ట్-2010 ప్రకారం అన్ని వైద్య సంస్థలు రిజిస్ట్రేషన్ పొందడం ద్వారా వైద్య సేవల నాణ్యత, పారదర్శకత మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల రిజిస్ట్రేషన్లు ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తయ్యేలా జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతుందని కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. శ్రీరామ్, జిల్లా ఫైర్ ఆఫీసర్ ముప్పిడి శ్రీనివాస్ రెడ్డి, పోలీసు శాఖ ప్రతినిధులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) జిల్లా అధ్యక్షురాలు ఆకుల శైలజ, ప్రధాన కార్యదర్శి మహేష్ కోశాధికారి నీలిమా సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

**-టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు**



జగిత్యాల ప్రతినిధి, జూన్12 (ప్రజాజ్యోతి): జర్నలిస్టుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, రాబోయే తరానికి ఆదర్శంగా నిలిచేలా యూనియన్ కార్యక్రమాలను చేపడుతున్నామని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఆయన అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు.?ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ, జిల్లాలోని యూనియన్సభ్యులందరికీ త్వరలోనే గుర్తింపు కార్డులు (ఐడీ కార్డులు) అందజేస్తామని, ఇప్పటికే 70 శాతం కార్డుల ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. మిగిలిన సభ్యులువివరాలు పంపిస్తే నెలాఖరులోపు అందజేస్తామన్నారు. అక్రిడేషన్ కార్డుల విషయంలో ఎటువంటి అపోహలు వద్దని, అర్హులైన ప్రతి జర్నలిస్టుకూ కార్డు అందేలా యూనియన్ కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు. జర్నలిస్టులకు శిక్షణా తరగతులు నిర్వహించేందుకు మీడియా అకాడమీని కోరామని, త్వరలోనే నియోజకవర్గాల వారీగా ఈ తరగతులునిర్వహిస్తామని చెప్పారు.?జర్నలిస్టులు, వారి కుటుంబాలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు చేయించేందుకు అధికారులతో చర్చించామన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ కల్పించాలని కలెక్టర్‌ను కోరగా, ఆయన సానుకూలంగాస్పందించారని, త్వరలోనే అన్ని మండలాల ఎంఈఓలకు సర్క్యులర్లుఅందుతాయని తెలిపారు. యూనియన్‌ను విచ్ఛిన్నం చేసే వారి పట్ల కఠినంగా ఉంటామని, ఫీల్డ్‌లో లేని వారిని యూనియన్ నుండి తొలగిస్తామని ఆయన హెచ్చరించారు.?ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాగుల గోపాల్ చారి, ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, హైదర్ అలీ, అల్లె రాము, లోక రమణా రెడ్డి, కోశాధికారి సిరిసిల్ల వేణు గోపాల్, సహాయ కార్యదర్శులు గుర్రం చంద్ర శేఖర్, కోరేపు రాజ్ కుమార్, చింత నరేష్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతిరోజూ 'డ్రై డే' పాటించాలి

## – డిప్యూటీ డీఎంహో డాక్టర్ ఎన్. శ్రీనివాస్



**జగిత్యాల టౌన్, జూన్ 12 (ప్రజాజ్యోతి):** జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలోని లింగంపేట మరియు ధరూర్ గ్రామాల్లో శుక్రవారం డిప్యూటీ డీఎంహో డాక్టర్ ఎన్. శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. 'శుక్రవారం డ్రై డే' సందర్భంగా నిర్వహించిన ఈ తనిఖీల్లో భాగంగా, గ్రామంలోని పలు ప్రాంతాల్లో నీటి నిల్వలను ఆయన పరిశీలించారు.?ఈ సందర్భంగా లింగంపేటలో కొబ్బరి బోండాలు, కొబ్బరి చిప్పలు అధిక మొత్తంలో నిల్వ ఉండటాన్ని, ధరూర్ గ్రామంలో పాత టైర్లలో నీరు నిల్వ ఉండటాన్ని ఆయన గుర్తించారు. ఈ నీటి నిల్వలు దోమల ఉత్పత్తికి కేంద్రాలుగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ, "కేవలం శుక్రవారం మాత్రమే కాకుండా, ప్రతిరోజూ ప్రజలు తమ పరిసరాలను 'డ్రై డే'గా పాటించాలి. కూలర్లు, టైర్లు, కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక్ గ్లాసుల్లో కొద్దిగా నీరు నిల్వ ఉన్నా దోమలు గుడ్లు పెట్టి వృద్ధి చెందుతాయి. ప్రజలంతా తమ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి" అని సూచించారు.ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు ఇంటింటా సర్వే చేస్తూ ప్రజల్లో దోమల నియంత్రణపై అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు. గృహ సందర్శన సమయంలో ఎవరైనా జ్వరాలతో బాధపడుతుంటే, వెంటనే వారి రక్త నమూనాలను సేకరించి పరీక్షల కోసం టీ–హబ్‌కు పంపాలని వైద్య సిబ్బందికి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగిత్యాలలో అగ్నిప్రమాదం దగ్ధమైన ఇల్లు



**జగిత్యాల టౌన్, జూన్ 12 (ప్రజాజ్యోతి):** జగిత్యాల పట్టణంలోని మోచి బజార్‌లో శుక్రవారం ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో ఓ ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, కుట్టు మిషన్ పనులు చేసుకునే గంగారం అనే వ్యక్తి నివాసంలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. చూస్తుండగానే మంటలు ఇంటి మొత్తం వ్యాపించడంతో ఇంట్లోని గృహోపకరణాలు, ఇతర సామగ్రి పూర్తిగా కాలి బూడిదయ్యాయి. స్థానికుల సమాచారంతో వెంటనే స్పం దించిన అగ్నిమాపక సిబ్బంది, సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం జరిగినట్లు తెలుస్తోంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఈదురు గాలుల బీభత్సం,





**ఎండపల్లి, జూన్ 12, ప్రజా జ్యోతి** మండలంలో శుక్రవారం సాయంత్రం ఈదురు గాలులు గాలి వాన భీభత్సం సృష్టించాయి. ఈదురు గాలుల గాలి వానల తాకిడికి మండలంలోని పలు గ్రామాల్లో భారీ ఈదురుగాలులకు పై కప్పు లేచిపోయి రోడ్డున పడ్డారు. దీంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ఈదురు గాలులు గాలి వాన తాకిడికి పలు రేకుల షెడ్డు కూలిపోయాయి. పలు చోట్ల తెలంగాణకు హరిత హారం పథకంలో భాగంగా పెంచిన చెట్లు విరిగిపడగా, మరికొన్ని చోట్ల రోడ్డు ప్రక్కన ఉన్న, ఇళ్ల సమీపంలోని చెట్లు నేలకొరిగాయి. దీంతో స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈదురు గాలుల తాకిడికి, ఎలాంటి నష్టం జరుగకుండా ముందస్తుగా విద్యుత్ సరఫరా ను అధికారులు నిలిపివేసారు,కాగా బారి ఈదురు గాలులకు నష్టం జరిగి కోల్పోయిన బాధితులు ప్రభుత్వం న్యాయం చేయాలని కోరుతున్నారు,

## భీమారంలో రేణుక ఎల్లమ్మ భక్తి గీతం చిత్రీకరణ



**భీమారం జూన్ 12 (ప్రజాజ్యోతి )**భీమారం మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ ప్రాంగణంలో శుక్రవారం రేణుక ఎల్లమ్మ భక్తి గీతం చిత్రీకరణ ఘనంగా నిర్వహించారు. ప్రముఖ జానపద నర్తకి జాను లిరి బృందం, పీఎల్ఆర్ మ్యూజిక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ చిత్రీకరణకు ఆలయ పరిసరాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నిర్మాత పి.ఎల్. రెడ్డి మాట్లాడుతూ ఆలయ ఆధ్యాత్మిక వాతావరణం నచ్చడంతో భీమారాన్ని చిత్రీకరణకు ఎంపిక చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ చెక్కపెల్లి స్వాతి–సంజీవ్, కోటగిరి గంగారాజు–లింగగౌడ్, బొమ్మెన ప్రశాంత్, పరమ ేశ్వర్, అంగడి ఆనంద్ తదితరులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వేములవాడపట్టణంలోపారిశుద్ధ్య పరిస్థితులపైమున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ఆకస్మిక తనిఖీ



**వేములవాడ,జూన్,12:ప్రజాజ్యోతి.**
వేములవాడ పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణ, డ్రైనేజీ వ్యవస్థ, అక్రమ చెత్త డంపింగ్ ప్రాంతాలను మున్సిపల్ కమిషనర్ లోకేష్ తో కలిసి మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు శుక్రవారం ఉదయం సంయుక్తంగా పరిశీలి ంచారు .పట్టణంలోని ప్రధాన రహదారుల వెంట, కాలువల సమీపంలో పేరుకుపోయిన చెత్త, నిర్మాణ వ్యర్థాలు, మురుగు నీటి ప్రవాహం తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికాం ులకు పలు సూచనలు చేశారు. కాలువల్లో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించి, మురుగు నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే రోడ్ల పక్కన అక్రమంగా నిర్మాణ వ్యర్థాలు, చెత్త వేస్తున్న ప్రాంతాలను గుర్తించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పట్టణ పరిశుభ్రతకు ప్రజలు కూడా సహకరించాలని, చెత్తను నిర్దేశిత ప్రాంతాల్లోనే వేయాలని విజ్ఞప్తి చేశారు. పారిశుద్ధ్య పనులను మరింత మెరుగుపరిచేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నామని, ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణం కల్పించడమే మున్సిపాలిటీ లక్ష్యమని చైర్మన్ తెలిపారు. ఈ తనిఖీలో సానిటేషన్ ఇన్స్పెక్టర్ సుకుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.